శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**నెల్లూరు కార్పొరేషన్, జూలై 10,ప్రభాతవార్త** జగనన్నకు చెబుదాం(స్పందన) అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో డీఆర్ఓ వెంకట నారాయణమ్మ, డీఆర్డీఏ పీడీ సాంబ శివారెడ్డి, జడ్పీ సీఈఓ చిరంజీవితో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలను జేసీ స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. క్రింది స్థాయిలో అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలన్నారు. ప్రజల నుంచి విజ్ఞప్తులు వచ్చినప్పుడు సకాలంలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్నకి చెబుదాం(స్పందన') కార్యక్రమం లో వచ్చే ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అవసరమైతే వ్యక్తిగతంగా తనిఖీ చేసి సంతృప్తికరంగా పరిష్కార మార్గం చూపించాలన్నారు. మెప్మా, ఐసీడీఎస్ పీడీలు కే.రవీంద్ర, సౌజన్య, డీఎంహెచ్ఓ పెంచలయ్య, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, బీసీ సంక్షేమాధికారి వెంకటయ్య, సర్వే రికార్డుల ఏడీ హనుమాన్ ప్రసాద్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## టోల్ ఫ్రీ నెంబర్ 14500 ఉపయోగించుకోవాలి



**కోవూరు జూలై 10ప్రభాతవార్త :** భావి జీవితాలను నాశనం చేసే మతునత పదార్థాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్ రవికుమార్ అన్నారు. కోవూరులోని స్పెషల్ ఎన్ఫక్షర్స్ మెంట్ బ్యూరో కార్యాలయంలో సోమవారం ఆయన నిర్వహించిన బహిరంగ వేలంపాటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు కోవూరులోని స్పెషల్ ఎన్ఫక్షర్స్ మెంట్ బ్యూరో పరిధిలో ఎక్కడైనా మత్తు పదార్థాలు స్టాక్ ఉన్నా, ఎవరైనా అమ్మకాలు చేస్తున్నా అటువంటి సమాచారాన్ని టోల్ఫ్రీ నెంబర్ 14500 కు సమాచారం ఇస్తే అటువంటి వారి వివరాలను గోప్యంగా ఉంచేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా మారేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ వేలంలో బొలేరో లారీ 4.52 లక్షలకు ప్రభుత్వ ధర నిర్ణయించగా.. వేలంపాటలో 5,33,360 రూపాయలకు వెళ్లిందన్నారు. అదేవిధంగా మోటార్ సైకిల్ ప్రభుత్వ ధర 24 వేలు నిర్ణయించగా 28 వేలకు వేలంపాటలో కైవసం చేసుకున్నారన్నారు. కోవూరు ఎస్ఈబీ సీఐ ఆర్. నరహరి, ఎస్సై శ్రీనివాస్, ఉన్నారు.

## నాడు-నేడు ఉన్నత పాఠశాల పనుల్లో అపశృతి

### - సారవ విరిగి కూలీలకు తీవ్ర గాయాలు



**తోటపల్లి గూడూరు, జూలై 10,ప్రభాతవార్త** చెన్నపల్లిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో నాడు-నేడు భవన నిర్మాణాల పనులు జరుగుతున్న సమయంలో ఈనెల 5వ తేదీన కొయ్యల సారవ విరిగి నలుగురు కూలీలు కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో నావూరు సీనయ్యకు నడుముకు తీవ్రమైన దెబ్బతగిలి వెన్నుపూస విరిగినట్లు డాక్టర్లు తెలిపారని వారి కుటుంబీకులు పేర్కొన్నారు. నెల్లూరులోని నారాయణ వైద్యశాలలో చికిత్స పొందుతున్నట్లు వారు తెలిపారు. పాఠశాల విద్యా కమిటీ ద్వారా తాపీ మేస్త్రీకి, నాడు-నేడు పనులు అప్పగించడం జరిగిందని వారు పేర్కొన్నారు. తమ కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చిన, బేల్దారి మేస్త్రీ, వర్క్ చేయిస్తున్న కాంట్రాక్టర్, రోజులు గడిచిన తర్వాతప్రస్తుతం తమకు సంబంధం లేదని బాధితులపై దురుసుగా ప్రవర్తించి, ఏం చేసుకుంటారు చేసుకోండి అని వారిని హేళనగా మాట్లాడారు. ఈ సందర్భంగా సోమవారం కుటుంబీకులు మాట్లాడుతూ తమను పనులకు తీసుకుపోయి మేస్త్రీ నాసిరకం కొయ్యలు చారువ కట్టి ఏడు మందిని వాటిపైకి ఎక్కించడంతో బరువుకు విరిగి కిందపడిపోయినట్లు గాయాలైనట్లు తెలిపారు. పోట్లపూడి గ్రామం నుంచి మేస్త్రీ ద్వారా నా ఊరు సీనయ్య, శూరపాక కిష్టయ్య, పొంగులూరు జనార్ధన్, పొంగులూరు హరి పనులకు వచ్చినట్లు వారు తెలిపారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితుని చూసేందుకు కూడా రాలేదని వారు ఆవేదన వెలిబుచ్చారు. దీనిపై పాఠశాల వర్గాలను సంప్రదించగా తాము సంఘటన జరిగిన వెంటనే విద్యాశాఖాధికారులకు పోలీసులకు సమాచారం అందించామని తెలియజేశారు. బాధితులు వైద్య ఖర్చులు నిమిత్తం, ఎలాంటి న్యాయం జరగలేదని, మాకు న్యాయం జరిగే వరకు స్కూల్ దగ్గర పనులను నిలుపుదల చేస్తామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## 15న కారుణ్య నియామక అభ్యర్థులకు సర్టిఫికేట్స్ పరిశీలన

**నెల్లూరు,జూలై10 ప్రభాతవార్త-విద్య** తమ సంస్థలో కారుణ్యనియామకాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 15న తమ కార్యాలయంలో సర్టిఫికేట్స్ పరిశీలనను నిర్వహించనున్నామని ఏపిఎస్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ పివి.శేషయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 1-1-2020 తర్వాత మృతి చెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు వారి అర్హతను బట్టి కండక్టర్, అసిస్టెంట్ మెకానిక్ పోస్టులను వారిని ఎంపిక చేయనున్నామన్నారు. కారుణ్యనియామకాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా 15వతేదీ 10 గంటలలోపు నగరంలోని తమ కార్యాలయంలో హాజరు కావాలని, ,అలా హాజరు కాలేకపోయిన వారి ఉద్యోగ అవకాశం కోల్పోవటంతోపాటూ భవిష్యత్‌లో కారుణ యనియామక అర్హత ఉండదన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులకు ఇప్పటికే ఈ మేరకు ఉత్తరాలను పంపిచంటం జరిగిందని తెలిపారు.

# ప్యాంట్లు వేసుకుంటే రైతులు కారా..?

### - కలెక్టర్‌పై సోమిరెడ్డి ఆగ్రహం



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 10,ప్రభాతవార్త** చెరువులో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన రైతులపై జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అనుచితంగా వ్యాఖ్యలు చేశారని మాజీ మంత్రి, టీడీపీ పొలిటట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సోమవారం రైతులు జిల్లా కలెక్టర్‌ను కలవగా మీరు రైతులంటే... ప్యాంట్లు వేసుకున్నారే..? రాజకీయాలు చేసేందుకు వచ్చారా... వెళ్లండి అని కలెక్టర్ అవమానించారని సోమిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గత వారం కలెక్టర్‌ను కలిసిన రైతులతో పంచెలు ధరించి నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలోకి చేరుకున్నారు. అయితే ఆ సమయంలో జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అక్కడ లేరు. జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ ఉండగా సోమిరెడ్డి ఆయనను కలిసి చెరువులో అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు చేసి కలెక్టర్ తీరుఐ తీవ్రస్థాయిలో తప్పుబట్టారు. రైతులు ప్యాంట్లు వేసుకోకూడదా అని ప్రశ్నించారు. ఆ రైతులు కష్టపడి పంట పండిస్తేనే కలెక్టర్ గదిలో కూర్చుని మూడు పూటలా తింటున్నారని పేర్కొన్నారు. గతంలో ఏ కలెక్టర్ కూడా ఈ విధంగా ప్రవర్తించ లేదని మండిపడ్డారు. కలెక్టర్ తీరు హేయమైందిగా అభివర్ణించారు. తక్షణం అధికారులు చెరువుల్లో అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని జేసీని కోరారు. అలాగే మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మట్టి అమ్ముకునే స్థాయికి మంత్రి కాకాణి దిగజారి పోయారని ఆరోపించారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని రిజర్వాయర్లు, చెరువుల్లో మంత్రి ఆయన అనుచరులు అక్రమంగా మట్టిని తవ్వి లేఅవుట్లకు విక్రయించుకుంటున్నారని, గ్రావెల్‌ను కూడా వదల్లేదని మండిపడ్డారు. గ్రావెల్ గుంతలకు చిన్నారులు బలి అవుతున్నారని ఆరోపించారు. ఇకనైనా అధికారులు స్పందించి ఆ ప్రాంతాల్లో తనిఖీ చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

# సమస్యల పరిష్కారంలో అలసత్వం తగదు



**నెల్లూరు క్రైమ్, జూలై 10,ప్రభాతవార్త** పోలీసు స్పందనలో వచ్చిన అర్జీల పరిష్కారంలో పోలీసు అధికారులు అలసత్వం ప్రదర్శించరాదని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి సూచించారు. ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి 108 ఫిర్యాదులు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, దివ్యాంగుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులతో అమర్యాదగా ప్రవర్తిస్తే సహించేది లేదని, సహనంతో వారి సమస్యలను విని, అర్థం చేసుకొని సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించిన ఎస్పీ హత్య, అనుమానస్పద, వరకట్న, మరణాల కేసులలో ఉన్నతాధికారుల పర్యవేక్షణలో క్షుణ్ణంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయా పోలీసు స్టేషన్ సిబ్బంది తెలిపారు. దొంగతనం, నేరాలు, దోపిడి కేసులలో చోరీ సొత్తు రికవరి కొరకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. బార్ కోడ్ స్కానర్, ఏఈపీఎస్(ఆధార్),క్రెడిట్ కార్డు వంటి సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెండింగ్ కేసులలో అలసత్వం లేకుండా దర్యాప్తు పూర్తి చేసి కోర్టులలో దాఖలు చేయాలని, స్పందన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేసేలా ఆదేశాలు జారీ చేశారు. స్పందనలో నమోదైన కేసులలో పురోగతి, తల్లిదండ్రులు వేదింపులు, సైబర్ నేరాలు, అనధికార చీటీలు, ప్రేమపేరుతో మోసం, కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేదింపులు, భూ, ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఇతర వివాదాలు, సమస్యలపై ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(క్రైమ్), డీటీసీ డీఎస్పీ, ఏఆర్ డీఎస్పీ, ఎస్బీ సీఐ లు పాల్గొన్నారు.

## కావలిని కష్టాలపట్నంగా మార్చేసిన అనకొండ కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి,జూలై 10 ప్రభాతవార్త** కావలి కనకపట్నంగా మారుతుందని బ్రహ్మంగారు చెప్పారని అయితే కావలిని కష్టాలపట్నంగా మార్చేసిన అనకొండ కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. కావలి పట్టణ జాతీయ రహదారిపై పొట్టి శ్రీరాములు సెంటర్‌లో సోమవారం రాత్రి జరిగిన యువగళం పాదయాత్ర బహిరంగ సభలో జనప్రవాహాన్ని చూసి నారా లోకేష్ దాదాపు గంటపైబడి మాట్లాడారు. కావలిని కనకపట్నం చేస్తాడని ప్రతాప్‌రెడ్డిని రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. ఆయన పేరులోనే ప్రతాపం వుంది తప్ప మనిషిలో ప్రతాపం లేదన్నారు. ప్రశాంతంగా వుండే కావలిని అరాచకాలకు అడ్డాగా ఈ ఎమ్మెల్యే మార్చేశాడన్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాకు కావలిని కెరాఫ్ అడ్రస్సుగా మార్చేశాడన్నారు. ఆయన చేసిన అవినీతి, అరాచకాల చిట్టా తెలుసుకున్న తర్వాత ఆయనకు ముద్దుగా అనకొండ అని పేరు పెడుతున్నానన్నారు. దోచుకోవడం, దాచుకోవడం ఈ కావలి అనకొండ స్పెషాల్టీ అన్నారు. ఆఖరికి సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలను కూడా ఈ అనకొండ వదలడం లేదన్నారు. కప్పరాళ్ళతిప్పలో బిసి గురుకుల పాఠశాలకు చెందిన నాలుగు ఎకరాల భూమిని ఎమ్మెల్యే అనకొండ ఆయన బినామీ ఈతముక్కల బాలమురళీరెడ్డి కబ్జా చేశాడన్నారు. సెంటు స్థలాల పేరుతో భారీ స్కామ్‌కు ఈ అనకొండ పాల్పడ్డాడన్నారు. ఎకరా 15 లక్షల రూపాయలు కూడా విలువ చేయని భూములను తన బినామీలైన అమరా వేదగిరి, సుబ్బారావు, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, రాణమ్మల ద్వారా కొనుగోలు చేసి ఎకరం 50 లక్షలకు ప్రభుత్వానికి అమ్మేసి కోట్లలో గడించిన అనకొండ కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు.ఈ సెంటు భూములలో అనకొండ అవినీతి ఎంతో తెలుసా అక్షరాల వంద కోట్లు అని నారా లోకేష్ చెప్పారు. ఈ ఎమ్మెల్యే అవినీతికి సహకరించలేదని ఏకంగా కలెక్టర్‌నే బదిలీ చేయించాడన్నారు. అంతేకాకుండా ఈ అనకొండ అనుచరులు వివేక్‌రెడ్డి, ప్రసాద్,మహేష్‌నాయుడు,రఘు, వెంకట్‌లతో కలిసి కావలి రూరల్, బోగోలు, దగదర్తి, అల్లూరు మండలాలలో విచ్చలవిడిగా గ్రావెల్‌ని తవ్వి కోట్లు గడించారన్నారు. ప్రతి రోజు 300 లారీల గ్రావెల్‌ను ఈ అనకొండ లేపేస్తున్నాడన్నారు. ఇసుక అక్రమ రవాణాకు కావలిని అడ్డాగా మార్చేశాడన్నారు. సముద్రపు ఇసుక కలిపి ఇతర రాష్ట్రాలకు ఈ అనకొండ అమ్మేస్తున్నాడన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని కలెక్షన్ పాయింట్‌గా ఈ అనకొండ మార్చేశాడన్నారు.ప్రతి రిజిస్ట్రేషన్‌కు కప్పం కట్టాల్సిందేనన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం ద్వారా ఈ అనకొండ ఒక రోజు కలెక్షన్ 15 లక్షల రూపాయలు అన్నారు.కావలిని అక్రమ లేఅవుట్లకు కేంద్రంగా మార్చేశాడన్నారు. అక్రమ లేఅవుట్లు వేసే వారి దగ్గర ఎకరాకు పది నుండి పదిహేను లక్షలు వసూలు చేస్తున్నాడు ఈ అనకొండ అన్నారు. కావలికి చెందిన దళితుడు కరుణాకర్‌ను వేధించి చంపేశాడన్నారు. కరుణాకర్ సాగు చేసుకుంటున్న చేపల చెరువును లాక్కొని హింసించి ఆత్మహత్య చేసుకునేలా చేశాడన్నారు. కరుణాకర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు తాను వస్తే అడ్డుకునే ప్రయత్నం చేశాడన్నారు. ఆ కుటుంబాన్ని మీ లోకేష్ ఆదుకున్నాడన్నారు. తనఖా పెట్టిన ఇంటిని విడిపించి కరుణాకర్ కుటుంబానికి ఇచ్చింది మీ లోకేషేనన్నారు. కరుణాకర్ వైసిపి పార్టీకి చెందినవాడన్నారు. అయినా టిడిపి ఆదుకుందన్నారు. దళిత యువకుడు హర్షాను పార్టీలో చేరమని అక్రమ కేసులు పెట్టి ఈ అనకొండ వేధించాడన్నారు. దీంతో ఎమ్మెల్యే ఇంటి ముందే హర్ష పురుగుమందు సేవించాడన్నారు. అతనికి వైద్యం అందించింది టిడిపినేనన్నారు. పెట్రోలు బంకులో పనిచేసే దళిత యువకుడు తేజపై ఈ అనకొండ గ్రావెల్ మాఫియా దాడి చేసి దారుణంగా కొడితే కేసులు లేవన్నారు. ఈ అనకొండ అవినీతిని ప్రశ్నిస్తే మహిళలపై దాడులు, మీడియా వారిపై దాడులు,తప్పుడు కేసులు,దళితులపై దాడులు చేస్తున్నాడన్నారు.

**టిడిపి హయాంలో కావలి అభివృద్ధిలో నెంబర్ వన్....**

గత టిడిపి పాలనలో కావలి అభివృద్ధిలో నెంబర్ వన్ చేశామని నారా లోకేష్ తెలిపారు. రోడ్లు, సిసి రోడ్లు,పేదలకు ఇళ్లు,సాగు, తాగునీరు ప్రాజెక్టులు కూడా నిర్మించింది టిడిపి పాలనలోనన్నారు. ఆక్వా ఎగుమతులలో కావలిని నెంబర్ వన్ చేశామన్నారు. నీరు-చెట్టు పథకం కింద చెరువులను అభివృద్ధి చేశామన్నారు. మత్స్యకారులకు వలలు, సైకిళ్లు, మోటార్‌బోట్లు, ఆటోలు, ట్రక్కులు, ఐస్‌బాక్సులు ఇచ్చామన్నారు. ఫిషింగ్ హార్బర్ కూడా తెచ్చింది టిడిపినేనన్నారు. అయితే మీరు పాలిచ్చే ఆవును వద్దనుకొని తన్నే దున్నపోతును తెచ్చుకున్నారన్నారు.ఈ అనకొండ ఎంత చేతగానివాడో నేను చెప్పడం కాదని నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీల నేతలు ఒక కరపత్రాన్ని వేసి పంచుతున్నారన్నారు. ఇది నాకు కూడా ఒకటి ఇచ్చారని చూపించారు. ఈ అనకొండ కావలిని దోచుకోవడమే తప్ప చేసిన అభివృద్ధి ఏమైనా వుందా అని ప్రశ్నిస్తూ కరపత్రం వేశారన్నారు. ఈ అనకొండే కాదు జగన్ కూడా కావలి ప్రజలను మోసం చేశాడన్నారు. కావలికి వచ్చిన సైకో జగన్ 150 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ఇచ్చిన హామీ నిదులు ఏవని ప్రశ్నించారు. ఒక్క రూపాయి వచ్చిందా, ఒక్క పని పూర్తయిందా అని ప్రశ్నించారు. అనకొండ వేసిన శిలాఫలకాలు తప్ప అభివృద్ధి లేదన్నారు. ట్రంకురోడ్డు విస్తరణ పనులు బబుల్‌గమ్‌లా సాగుతున్నాయన్నారు. పనులు పూర్తి చేయడన్నారు. తుమ్మలపెంట రోడ్డు ఘోరంగా వుందన్నారు. టిడిపి పాలనలో కేటాయించిన డబ్బులకు కమీషన్ల కోసం పనులు ఆపేశాడన్నారు.కావలి పట్టణానికి వంద గ్రామాలతో అనుసందానం చేసే పెద్దపవని ఫ్లైవోవర్ పనులు పూర్తి చేయలేని వేస్ట్ ఈ ఎమ్మెల్యే అనకొండ అన్నారు. కావలి నియోజకవర్గంలో జరిగిన అవినీతి అక్రమాలపై నారా లోకేష్ ఏకరవు పెట్టారు. ఈ అనకొండ భూ అక్రమాలపై సిట్ వేస్తామన్నారు. మింగిన డబ్బు మొత్తం కక్కిస్తామన్నారు. పేద ప్రజలకు పంచుతామన్నారు. టిడిపి కార్యకర్తలను వేధించిన వారు కావలిలో వున్నా, కాంబోడియాకు పారిపోయినా పట్టుకొచ్చి లోపల వేస్తానని నారా లోకేష్ హెచ్చరికలు చేశారు. ఈ బహిరంగ సభలో మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పరసా రత్నం, ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, యువపారిశ్రామికవేత్త దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, పోతుగంటి అలేఖ్య, మలిశెట్టి విజయలక్ష్మి, సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బీద గిరధర్, నెలవల సుబ్రమణ్యం, మన్నవ రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## కక్షసాధింపుతోనే దుకాణం ధ్వంసం

నెల్లూరు వైద్యం, జూలై 10,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ కార్యకర్తపైన కక్ష సాధింపులు భాగంగా నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ టీడీపీ నేత గౌస్ చెల్లెలి టైలరింగ్ షాపును తొలగించారని టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు అల్లాభక్షు ఆరోపించారు. సోమవారం మినీ బైపాస్ రోడ్డులోని వనంతోపు సెంటర్‌లో ఉన్న హోటల్లో అల్లాభక్షు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. టక్కే మిటర్లో 37 ఏళ్లుగా దుకాణం నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఇటీవల అధికార పార్టీ నేతలు గౌస్ చెల్లెలు అయినా సహారా టైలరింగ్ షాపును కూల్చి వేయడం దుర్మార్గమన్నారు. ఆమె ఒంటరి మహిళ అని కూడా లేకుండా ఆమె షాపును ధ్వంసం చేయడం ఏమిటని అన్నారు. వైఎస్సార్‌సీపీలో గౌస్ చేరాలని కోరడంతో ఆయన తిరస్కరించడం జరిగిందన్నారు. అది చూసి ఓర్వలేని నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ ఆయన అనుచరులు మున్సిపల్ అధికారులపై ఒత్తిడి తెచ్చి రోడ్డు ఆక్రమణలో దుకాణం ఉందని నిర్దాక్షణంగా కూల్చివేశారని అల్లాభక్షు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతానికి కార్పొరేటర్‌గా గతంలో అనిల్‌కుమార్ ఉన్న రెండు సార్లు ఎమ్మెల్యే ఒకసారి మంత్రిగా ఉన్న ఈ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. కనీసం మున్సిపల్ అధికారులు ముందస్తు నోటీసులు కూడా ఇవ్వకుండా ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడటం దారుణమన్నారు. ఎమ్మెల్యే చెబితే ఎలాంటి దౌర్జన్యానికైనా మున్సిపల్ అధికారులు తెగబడతారా అని ప్రశ్నించారు. నగరంలో మున్సిపాలిటీ అవినీతమైపోయిందని, నగర ఎమ్మెల్యే ఎలా చెబితే అలా ఆడుతున్నారని మండిపడ్డారు. నగర కార్పొరేషన్‌లో చట్ట విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన కూడా అధికారులు డబ్బులు దండుకుంటూ ఆ నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారని విమర్శించారు. దుకాణం కూల్చి వేస్తున్నారని నగర ఎమ్మెల్యే అనిల్ దగ్గరికి వెళ్లి మొరపెట్టుకున్నా నాకు ఎలాంటి సంబంధం లేదని, అది నా నియోజకవర్గం కాదని అనడం ఒక ఎమ్మెల్యేగా సిట్టుచేటని అన్నారు. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి కూడా తీసుకెళ్లామని లోకేష్ ఆమెకి తగు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అల్లాభక్షు పేర్కొన్నారు. అనంతరం అల్లాభక్షు రూ.50వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పింఛన్లు అందిస్తున్న బాలాజీ

**నెల్లూరు వైద్యం, జూలై 10,ప్రభాతవార్త :** గత 8ఏళ్లుగా ప్రతి నెల 2 వందల మంది పేదలకు ప్రతి నెల రూ.200లు చొప్పున పెన్షన్లు అందిస్తున్న మాజీ కార్పొరేటర్ మీదూరి ప్రశాంత్ సోమవారం జులై నెలకి సంబంధించిన పింఛన్లను స్థానిక కాపాడిపాలెంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నేత బాలాజీ హాజరయ్యారు.

## చిరమణ జ్ఞాపకార్థం అన్నదానం

**నెల్లూరు వైద్యం, జూలై 10,ప్రభాతవార్త** : చిరమణ బాలయ్య జ్ఞాపకార్థం నెల్లూరు నగరంలోని మద్రాసు బస్టాండ్ సమీపంలో ఉన్న ఇండియన్ రెడ్‌క్రాస్ స్పాస్టిక్ సెంటర్‌లో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులు మాజీ రంజి క్రీడాకారులు కోటారెడ్డి పాల్గొన్నారు. బాలయ్య కుమారకుడు అలెగ్జాండర్ బ్యూటీ పార్లర్ నిర్వాహకులు పరమేశ్వరరావు, ఆయన సతీమణి వాణి, వాసవి లత, మల్లిఖార్జునరావు, ప్రశాంత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. ప్రిన్సిపాల్ గురునాథం, ఏఆర్‌వి క్లినిక్ కన్వీనర్ ఇంకురెడ్డి, కార్యదర్శి మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి



**కోవూరు జూలై 10ప్రభాతవార్త :** ప్రభుత్వం అందజేసే పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందించేలా వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం వలంటీర్లకు, సచివాలయ ఉద్యోగులకు జగనన్న సురక్షపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వలంటీర్ వారి వారి పరిధిలోని 50 కుటుంబాల్లో ఇంకా ఎవరైనా అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందకపోతే అటువంటి వారిని గుర్తించి పథకాలు అందేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జగనన్న సురక్ష ద్వారా 11 రకాల ధృవీకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందని, వీటిపై వలంటీర్లు వారి వారి పరిధిలో అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై. విజయ, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, గ్రామ సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## గోడు వినేవారెవరు

**వరికుంటపాడు,జులై10,ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రజా సమస్యలను ఎక్కడికక్కడే తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రతి సోమవారం మండల అదికారులను జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ఆదేశాలిస్తున్నప్పటికి వరికుంటపాడు మండలంలో అదికారులు మాత్రం తమకేం సంబందంలేనట్లు వ్యవహరిస్తున్నారు.నామ మాత్రంగ కొంతమందిమాత్రం వచ్చామా వెళ్ళామా అన్నట్లు వ్యవహరిస్తుంటే మరికొంతమంది మొహం చాటేస్తుండడం విమర్శలకు దారితీస్తున్నాయి.సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ఎం.పి.డి.ఒ హాజరై వెంటనే జగనన్న సురక్ష కార్యక్రమానికి వెళ్ళగ ఆఖరికి ఏ.ఒ రవికుమార్ సి.హెచ్.ఒరాజశేఖరరాజు,ఐ.సి.డి.ఎస్ సూపర్‌వైజర్ కళావతిలు మాత్రమే చివరికి మిగిలారు.ఇలా మండల అదికారులే విదులకు హాజరుకాకపోవడంపై ప్రజలు విమర్శిస్తున్నారు.

## మదరసా నిర్మాణానికి రామనాథమ్మ చారిటబుల్ ట్రస్టు రూ. 25 వేలు వితరణ



**కోవూరు జూలై 10ప్రభాతవార్త :** కోవూరు మండలం నేతాజీ నగర్‌లో అనాథ బాలబాలికల కొరకు నిర్మిస్తున్న మదరసా నిర్మాణానికి గానూ పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు ద్వారా 25 వేల రూపాయలను మదరసా నిర్వాహకులకు అందజేయడం జరుగుతుందని కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన స్థానిక పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పాఠశాల అభివృద్ధి గురించి ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తితో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ఈ పాఠశాలలోని బాలికల కొరకు వారి ఉపయోగపడే రీతిలో తమ ట్రస్టు ద్వారా మరుగుదొడ్లు రూపొందించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 చెంచులక్ష్మమ్మ, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

## ఎం.పి.డి.ఒచే సచివాలయం తనిఖీ

**బిట్రగుంట,జూలై10,ప్రభాతవార్త:**బోగోలు మండలం తాళ్ళూరు సచివాలయాన్ని ఎం.పి.డి.ఒ వెంకటసుబ్బారావు సోమవారం తనిఖీచేశారు.సచివాలయంలో పలురికార్డులను పరిశీలించిన అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమంపై సచివాలయ సిబ్బంది వాలంటీర్లకు ఆయన తగు సూచనలు చేశారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు జూలై 10ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం ఆలయంలో స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. ఆలయ చైర్మన్ బి. సురేష్, ఆలయ ధర్మకర్తలు పి. మోహన్, ఏ. హనుమారెడ్డి, నాగరాజు, వంశీ, తదితరులు ఉన్నారు.

# ప్రజలందరికి సంక్షేమపదకాలు అందించడమే ధ్యేయం



**దుత్తలూరు,వరికుంటపాడు,జులై10,ప్రభాతవార్త:**అర్హులైన ప్రతి వక్కరికి సంక్షేమపదకాలు అందించడమే ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి రాజ గోపాలరెడ్డి అన్నారు.సోమవారం దుత్తలూరు మండల పరిదిలోని లక్ష్మీపురం సచివాలయంలో మండల అదికారులతో సమీక్షాసమావేశం నిర్వహించి అనంతరం గడప,గడపకు మన ప్రభుత్వం కార్యాక్రమాన్ని మండల కన్వీనర్ దొంతురెడ్డి వాసుదేవారెడ్డి, జట్.పి.టి.సి సభ్యురాలు లెక్కల లక్ష్మీకాంతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈసందర్బంగ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గడప,గడపకు తిరిగి ప్రభుత్వంఅందించిన సంక్షేమపదకాలు ఇంకా అందని పదకాలను గూర్చి ఏమైనా సమస్యలు వున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.తమ కాలనీలలో సి.సి రోడ్లులేవనివీది దీపాలు లేవని ఆయన దృష్టికి తీసుకురాగ వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్త,వాలంటీర్ల వ్యవస్తద్వార ప్రజల ముంగిటకే సంక్షేమ పదకాలు తీసుకొచ్చారని కొనియాడా రు. 2024లో సైతం జగనన్ననే ముఖ్యమంత్రిగ చేసుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై వుంద న్నా రు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వెంకటసుబ్బ మ్మ, ఎం.పి.టి.సి సభ్యుడు కె వెంకటేశ్వర్లు,జట్.పి కోఆప్షన్ సభ్యుడుగాజుల తాజుద్దీన్,ఎం.పి.డి.ఒ సాయిప్రసాద్,తహసిల్‌దార్ సోమ్లానాయక్,ఏరియా కోఆర్డినేటర్ కేశవరెడ్డి,పంచాయతి కార్యదర్శి నరసింహారెడ్డి,వి.ఆర్.ఒ శ్రీనివాసులు,పి.ఆర్.ఎ.ఇ రవీంద్రనాద్,ఎ.పి.ఒ బ్రహ్మయ్య,ఎ.పి.ఎం శ్రీనివాసులు,వై.సి.పినేతలు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో లేని విఆర్ఒలు- అవస్థల్లో ప్రజలు

**వింజమూరు,జులై10ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో గ్రామ రెవెన్యూ అధికారులు పలువురు అందుబాటులో ఉండడం గగనం కావడంతో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. మండలంలో 11గ్రామ సచివాలయాలుండగా అందులో వింజమూరు మండల కేంద్రంలో నలుగురు విఆర్ఒలు, కాటేపల్లి, బుక్కాపురం , ఊటుకూరు, చాకలికొండలో ఒక్కరివంతున మరో నలుగురు విఆర్ఒలు విధులు నిర్వహిస్తుండగా ఇటీవల ఖాళీల భర్తీలో భాగంగా వింజమూరు మండలానికి మరో ముగ్గురు విఆర్ఒల నియామకం జరిగినట్లు సమాచారం . అయితే వారు ఇంతవరకు బాధ్యతలు చేపట్టకపోవడం పట్ల పలు సందేహాలు వెలువడుతున్నాయి.

ప్రస్తుతం విధుల్లో ఉన్నవారైన ప్రజలకు అందుబాటులో ఉంటున్నారా అంటే లేదనే సమాధానం ప్రజల నుండి విన్పిస్తుంది. కొందరు విఆర్ఒలు ఉదయం, సాయంత్రం ఎపిఎఫ్ఆర్ఎస్ , మరికొంత మంది విఆర్ఒలు జిఎస్‌డబ్ల్యుఎస్ ద్వారా ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో విధులకు హాజరైనట్లు సాంకేతిక విభాగ సిస్టంలో నమోదు చేస్తూ వెనువెంటనే కంటికి కనిపించకుండా వెళ్ళిపోతున్నారనే విమర్శలు బలంగా ఉన్నాయి. రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకునేందుకు విఆర్ఒలకోసం గ్రామ సచివాలయాలకు వెళితే ఇప్పుడే తహసిల్దార్ కార్యాలయాలకు వెళ్ళారని, తహసిల్దార్‌కార్యాలయానికి వెళితే సచివాలయంలోనే ఉంటారనే సమాధానాలు పరిపాటిగా మారాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. రెండు చోట్ల చూసి ఫోన్ చేయగా ఫీల్డ్ మీద ఉన్నామంటూ చెబుతున్నారని, మరికొందరు ఫోన్ లు తీయడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి విఆర్ఒలు సచివాలయాల్లో ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# గదులు లేక అవస్థల్లో బాలికలు

- అసంపూర్తి భవనాలు- ఎమ్మెల్యేగారూ స్పందించరూ..





**కోవూరు జూలై 10ప్రభాతవార్త : :** కోవూరులోని బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న బీసీ బాలికల వసతి గృహంలో గత రెండు సంవత్సరాలుగా రెండు అదనపు గదులు అసంపూర్తి దశలో ఉన్నాయి. కేవలం నిధుల కొరత కారణంగా సంబంధిత శాఖ అధికారులు ఈ నిర్మాణ పనులను పూర్తి చేయలేక పోవడంతో అవి విద్యార్థినులకు ఉపయోగపడలేకున్నాయి. ఇటీవల ఈ పాఠశాలలో కోవూరు నియోజకవర్గ స్థాయిలో పదవ తరగతిలో మంచి ఫలితాలు రావడంతో వసతి గృహంలో చేరేందుకు చుట్టుపక్కల మండలాల నుంచి అధిక సంఖ్యలో బాలికలు వస్తున్నారు. అయితే బీసీ బాలికల వసతి గృహంలో కేవలం 6 గదులు మాత్రమే బాలికలకు ఉన్నాయి. ప్రస్తుతం ఈ వసతి గృహంలో 170 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. ఒక్కో గదిలో 20 నుంచి 30 మంది విద్యార్థులు నిద్రకు ఉపక్రమించాల్సిన పరిస్థితి ఉంది. దీంతో తీవ్ర అవస్థలతో ఈ వసతి గృహంలో విద్యార్థినులు చదువు కొనసాగిస్తున్నారు. కేవలం ఈ రెండు భవనాలను కిటికీలు, విద్యుత్ , ఫ్లోరింగ్ చేస్తే ఈ రెండు గదులు ఉపయోగపడే పరిస్థితి కేవలం నిధులు చాలకపోవడంతో పనులు చేసే కాంట్రాక్టర్లు అసంపూర్తిగా వదిలేశారు. జిల్లా అధికారులు గానీ, కోవూరు ఎమ్మెల్యేగానీ ఈ భవనాలపై దృష్టి సారించి అసంపూర్తిగా ఉన్న వీటిని పూర్తిచేసేలా దృష్టి పెట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయాన్ని శనివారం పాఠశాలకు వస్తున్న ఎమ్మెల్యే దృష్టికి ఈ వసతి గృహంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినులు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారు.

## బోగోలులో పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం



**బిట్రగుంట,జులై10,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన బోగోలులో సోమవారం గ్రామవార్డు వాలంటీర్లు జనసేవ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధంచేశారు.వాలంటీర్ల వ్యవస్తపై అనుచిత వ్యాఖ్యలుచేసి తమ మనోభావాల్ని దెబ్బతీశాడని నిరసిస్తు వారు ఈఆందోళనకు దిగారు.కరోనాలాంటి విపత్తుసమయంలో తాము చేసినసేవలు ప్రజలు గుర్తించి ప్రశంసిస్తే జనసేన అధ్యక్షుడు కించపరచి మాట్లాడడం తగద న్నారు.తక్షణమే ఆయనవాలంటీర్లకు ఆయనక్షమాపణ చెప్పకపోతే ఆందోళన ఉధృతంచేస్తామని హెచ్చరించారు.

## జగనన్న కాలనీలో బోరు ఏర్పాటు

**వింజమూరు,జులై10ప్రభాతవార్త:**వింజమూరు పంచాయతీ పరిధిలోని జిబికెఆర్ ఎస్టీకాలనీలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటినివేశన స్థలాల లేఅవుట్‌లలో సోమవారం ప్రభుత్వం బోరును ఏర్పాటు చేశారు. మండల వైసిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, మాజీ కన్వీనర్‌లు గువ్వల కృష్ణారెడ్డి, మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డిలు స్థానిక వైసిపి నేతలతో కలసి బోరు పనులను పరిశీలించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసినవెంటనే ప్రజాసంక్షేమ కార్యక్రమాలతో పాలన అందిస్తున్నారన్నారు. గతమెన్నడూ లేని విధంగా ఇంటినివేశన పట్టాలు మంజూరు చేసి విలువైన ప్రాంతాల్లో లేఅవుట్లు వేసి అక్కడ మౌళిక వసతులను కల్పించడంతోపాటు లబ్దిదారులు వెంటనే నివాసాలు ఏర్పాటు చేసుకునేందుకు కూడా అన్ని రకాల చర్యలు చేపడుతున్నా రన్నారన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ మద్దూరు చిన్నికృష్ణారెడ్డి, మద్దూరు బాలకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

## వైసిపిలో చేరిన టిడిపి కార్యకర్తలు




కావలి, జులై 10 ప్రభాతవార్త కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసంలో కావలి పట్టణ, పలు ప్రాంతాలకు చెందిన టిడిపి కార్యకర్తలు సోమవారం వైసిపి పార్టీలో చేరారు. వారందరికి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైసిపి కండువలు కప్పి అందరిని పార్టీలోకి ఆహ్వానించారు. పేరుపేరున పలకరించారు. ఇది మంచి పరిణామమన్నారు. సియం జగనన్న పాలన, నియోజకవర్గంలో తాను చేస్తున్న అభివృద్ధిని చూసి టిడిపి పార్టీకి గుడ్‌బై చెప్పి ఇంత మంది వైసిపి పార్టీలో చేరడం ఎంతో ఆనందంగా వుందన్నారు. కార్యకర్తల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా అధికారులు

**కందుకూరు,జూలై10,ప్రభాతవార్త:**ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా రెవెన్యూ సిబ్బంది వ్యవహరిస్తే ఉపేక్షించబోమని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు.సోమవారం కందుకూరు తహశీల్దార్
కార్యాలయంలో గ్రీవెన్స్‌లో పాల్గొన్న ఆయన రెవెన్యూ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి,చట్ట పరిధిలో ప్రజలకు చేయవలసినటువంటి కార్యక్రమాలను శీఘ్రంగా చేయాలని,ప్రజలు కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సబబు కాదని ఆయన అన్నారు.ప్రజల విషయంలో ప్రజా సమస్యలు విషయంలో తటస్థ విధానాన్ని,అవినీతికరమైనటువంటి రెవెన్యూ అధికారులను సరెండర్ చేయడానికి కూడా వెనకాడబోమని ఆయన ఈ సందర్భంగా ఘాటుగా స్పందించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లోకేష్ బహిరంగ సభకు తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్లు

**బిట్రగుంట, జులై 10 ప్రభాతవార్త** కావలిలో సోమవారం నిర్వహించనున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా జరిగే బహిరంగ సభకు బోగోలు మండలం నుండి తెలుగుతమ్ముళ్ళు తరలివెళ్లారు. బహిరంగ సభ విజయవంతం చేసేందుకు టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో మండలంలో ముఖ్య నేతల ద్వారా జనసమీకరణతో తరలివెళ్లారు.

## కావలిలో కనీవినీ ఎరుగని రీతిలో వినూత్న లోకేష్ ఫ్లెక్స్‌లు



**కావలి, జులై 10 ప్రభాతవార్త** కావలిలో ఇప్పటి వరకు కనీవినీ ఎరుగని రీతిలో నారా లోకేష్ యువగళం పాదయాత్రను పురస్కరించుకొని కావలి టిడిపి ఆధ్వర్యంలో సోమవారం వినూత్న రీతిలో ఏర్పాటు చేసిన నారా లోకేష్ ఫ్లెక్స్‌లు కావలిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉదయగిరి బ్రిడ్జి ప్రారంభం నుంచి కొస వరకు పసుపుపచ్చ విద్యుత్ లైట్లతో దేదీప్యమానంగా ఆ ప్రాంతం అదిరింది. పట్టణ జాతీయ రహదారిపై డివైడర్ల మధ్య భారీగా నారా లోకేష్ ఫ్లెక్స్‌లను ఏర్పాటు చేశారు. భారీ పోలీస్ బందోబస్తుతో బహిరంగ సభ ప్రాంతమైన పొట్టి శ్రీరాములు సెంటర్ జనంతో కిక్కిరిసిపోయింది. కావలి పసుపుమయమైంది. భారీ ఫ్లెక్స్‌ల ఏర్పాటు పెద్ద చర్చనీయాంశమైంది. లక్షలు ఖర్చు పెట్టి సరికొత్త పంథాలో నారా లోకేష్ ఫ్లెక్స్‌లు ప్రజల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## గర్భవతులు క్రమం తప్పకుండా వైద్య పరిక్షలు నిర్వహించుకోవాలి



**వేపినాపి(రాపూరు), జూలై10ప్రభాతవార్త** గర్భవతులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరిక్షలను నిర్వహిం చుకోవాలని వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ప్రమీలా రాజకుమారి కోరారు. సోమవారం వేపినాపి పిహెచ్‌సిలో సి.ఎం.ఎస్‌ఎం.ఐ కింద ఆమె గర్భవతులకు ఆరోగ్య పరిక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వారికి రక్త పరిక్షలను నిర్వహించి రక్త హీనత వున్నవారికి మందులు పంపిణీ చేసి వారు తీసుకోవాలసిన జాగ్రత్తలను వివరించారు. గర్భవతులు ప్రతి నెల క్రమం తప్పకుండా వైద్య పరిక్షలను నిర్వహించుకోని వైద్యుల సలహాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి పరిధిలోని వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

## లెప్రసి సర్వేను పరిశీలించిన జిల్లా జోనల్ ఆధికారి



**రాపూరు, జూలై10ప్రభావార్త** మండల కేంద్రమైన రాపూరులో జరుగుతున్న లెప్రసీ సర్వేను సోమవారం డిస్టిక్ జోనల్ అధికారి డాక్టర్‌ఎస్.సతీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెప్రసీ సర్వేలో సిబ్బంది 5 కేసులు గుర్తించినట్లు తెలిపారు. అలాగే మరో మూడు ఎంబి కేసెస్, రెండు పిబి కేసులనును గుర్తించి ట్రీట్‌మెంట్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సర్వేలో డిపిఎమ్ఓ మోహన్ రావు, వేపినాపి వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అమలు చేస్తున్న పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వానివే



**కోవూరు, జూలై 10 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాల్లో అధిక శాతం కేంద్ర ప్రభుత్వానివే అని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రఘురామయ్య తెలిపారు. కోవూరు మండలం కోవూరు పంచాయతీ పరిధిలో సోమవారం గడపగడపకు బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమలు చేస్తున్న పథకాలకు వాటి అక్షరాలు పేరు మార్చి తన పథకాలుగా చెప్పుకోవడం వైసీపీ ప్రభుత్వం యొక్క చేతకాని తనంగా తాము భావిస్తున్నామన్నారు. పేదల ఇళ్లకు నిధులు ఇవ్వడం, అంగన్‌వాడీ కేంద్రాలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేసేందుకే తాము ఈ కార్యక్రమాన్ని గడపగడపకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి నగేష్, , జనార్ధన్, మల్లికార్జున, , తదితరులు ఉన్నారు.

## పదవి తరగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్ధులకు బహుమతులు

**రాపూరు, జూలై10ప్రభాతవార్త** రాపూరు మండలంలోని ఈ ఏడాది జరిగిన పదవ తరగతి పరిక్షలలో ప్రధమ స్థానాలు సాదించిన విద్యార్థులకుశ్రీకిరెడ్డి రాఘవ రెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా నగదు బహుమతులను సోమవారం ఆందజేశారు. ఈ సందర్భంగారాపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధమ, ద్వితియ, తృతియ స్థానాలు సాధించిన అవినాష్, చరణ్, చైతన్యలకువరుసగా రూ. 10 వేలు, రూ.5 వేలు, రూ. 3వేల రూపాయిలు పాఠశాల ప్రదానోపాధ్యాయుడు దయకర్ రావుచేతుల మీదుగా ట్రస్ట్ ఛైర్మన్ శశిరెడ్డి ఆందజేశారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధమ, ద్వితియ, స్థానాలు సాధించిన హన్సికా బేగం, సారా శ్రీనిధి, లకు వరుసగా రూ.10 వేలు, రూ.5వేల రూపాయిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులుడాక్టర్ కె.లీలా కుమార్ చేతుల మీదుగా ట్రస్ట్ తరుపును శ్రీకిరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, శ్రీకిరెడ్డి రాధాలు ఆందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్ధినీ, విధ్యార్ధులు పాల్గోన్నారు.

## పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం చేసిన వాలంటీర్లు

**సిద్దవరం(రాపూరు), జూలై10ప్రభాతవార్త** రాష్టంలో ప్రజలకు నిరంతరం మెరుగైన సేవలను అందిస్తున్న వాలంటీర్లపై ఏలూరులో జరిగన బహిరంగ సభలో అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన పార్టీ ఆధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం మండలంలోని సిద్దవరంలో గ్రామ వాలంటీర్లు ఆయ దిష్టి బోమ్మను దగ్ధం చేశారు. కరోనా వంటి విపత్కర సమయంలో జనసేన నేతవ్యాధికి భయపడి ఎక్కడో పక్క రాష్టంలో దాక్కోన్నాడన్నారు. ఆ సమయంలో కూడా తాము ప్రాణాలను లెక్క చేయకప్రతి ఇంటికి వెల్లి వారికి కావలసిన మందులు అందజేసినట్లు తెలిపారు. ప్రతి నిత్యం తమ పరిధిలోని కుటుంభాలతోమమేకమై వారికి కావలసిన పత్రాలను, సంక్షేమ పధకాలకు సంబందించిన వివరాలు అందించి ఎంతగానో సేవ చేస్తున్నట్లు తెలిపారు. అటువంటి వాలంటీర్ల వ్యవస్థపై పవన్ కళ్యాణ్ అనుషిత వ్యాఖ్యలు చేయడం ఎమిటని వారుమండిపడ్డారు. రాజకీయ ఆరోపణలు వుంటే హుందాగా ప్రత్యర్థులపై ఆరోపణలు చేయలే కాని సేవ చేస్తున్నన తమపై ఆరోపణలు ఎమిటని వారు ప్రశ్నించారు. వెంటనే వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్‌క్షమాపన చేప్పాలని వారు డిమాండ్ చేశారు. దీంతో పాటు రాపూరు బిట్ 1 సచివాలయం, మండలంలోని అన్ని సచివాలయల పరిధిలోని వాలంటీర్లు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యల పట్ల నిరసన వ్యక్తం చేశారు.

## నేడు గిలకపాడు,బోజ్జనపల్లిలో జగనన్న సురక్ష

**రాపూరు, జూలై10ప్రభాతవార్త** మండలంలోని గిలకపాడు, బోజ్జనపల్లి సచివాలయాలలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లురాపూరు యంపీడీఓ అప్పాజీ సోమవారం తెలిపారు. ఉదయం 9 గంటలకు నిర్వహించే ఈ కార్యమంలో ప్రజలుకుఅవసరమైన పలు రకాలైన ధృవీకరణ పత్రాలను అధికారులు వారికి అందించనున్నట్లు తెలిపారు. గిలకపాడు, బోజ్జనపల్లి సచివాలయాల పరిధిలోని ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై వారికి అవసరమైన ధృవీకరణ పత్రాలను పోందాలని కోరారు.

## రెండు రోజుల పాటు గడప గడపకు మన ప్రభుత్వం

**రాపూరు, జూలై10ప్రభాతవార్త** రాపూరు మండలంలో రెండు రోజుల పాటు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని తిరుపతి జిల్లావైసిపి ఆధ్యక్షుడు, రాష్ట కమ్యూనిటీ డెవలప్ మెంట్ బోర్డు ఛెర్మన్, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయ కర్త నేదురుమల్లిరాంకుమార్ రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల యంఎల్‌సీ మేరిగ మురళీధర్‌తో కలసి నిర్వహిస్తారని వైసిపి నాయకులు తెలిపారు. ఇందులో బాగంగా ఈ నెల 12వ తేది బుదవారం గుండవోలు సచివాలయం పరిధిలోని ఏపూరు గ్రామంలో, 13వ తేదిగుండవోలు గ్రామంలో వీరు పర్యటించి ప్రజలకు ప్రభుత్వం అందిస్ను సేంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తారని తెలిపారు.

## సంగంలో అట్టహాసంగా ఆనం జన్మదినవేడుకలు



**సంగం జులై 11 ప్రభాతవార** మండలకేంద్రమైన సంగంలో బంగ్లా సెంటర్‌లో మాజీ ఆర్దికశాఖామంత్రి, ఆత్మకూరు నియోజవకర్గం టిడిపి ఇన్‌చార్జి ఆనం రామనారాయణరెడ్డి 72 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంగం మండలం తెలుగుదేశం పార్టీ అద్యక్షులు గుండ్ల పల్లి శ్రీనివాస్‌యాదవ్, మాజీ జిల్లా కార్యదర్శి బాణా శ్రీనివాసులురెడ్డి , మండల ప్రధానకార్యదర్శి షేక్ బాబు, కోలగట్ల నాయకులు బద్దెపూడి వెంకటేశ్వర్లునాయుడు, అల్లూరి శ్రీదర్‌రెడ్డి, పెరమన నాయకులు బాస్కర్‌నాయుడు, సంగం నాయకులు కాకు వెంకటేశ్వర్లుయాదవ్, నూతలపాటి శ్రీనివాసులునాయుడు, పేర్ల రవీంద్ర పెంచలయ్య, తలుపూరుపాడు నాయకులు షేక్ ఖాదర్‌బాషా, షేక్ నాయక్, తరుణవాయి నాయకులు మోచర్ల మోహన్, దేగా రామచంద్రయ్య, గాంధీజనసంఘం నాయకులు మానికల కృష్ణమూర్తి అన్నారెడ్డిపాళెం నాయకులు మెట్టు విజయకృష్ణారెడ్డి, నాని, జెండాదిబ్బ నాయకులు వేణుబాలు, పెంచలయ్య, నెల్లూరు రమేష్, తదితరులు కేకును కట్ చేసి పెద్దఎత్తున బాణా సంచిని పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని మంచి పదవులు పొందాలని భగవంతుడ్ని కోరినట్లు వారు తెలిపారు. ఈకార క్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు, ఆనం అభిమానులు పాల్గోన్నారు.

## 'ఆనం'ను కలిసిన పాతపాటి



**అనంతసాగరం, జులై10ప్రభాతవార్త:** వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు , ఆత్మకూరు నియోజకవర్గ టిడిపీ ఇన్‌చార్జ్ ఆనం రామనారాయణరెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం నెల్లూరులో నిర్వహించారు. ఈవేడుకలకు అనంతసాగరం మండల టిడిపి సీనియర్ నాయకులు పాతపాటి మధుసూధన్‌రెడ్డి హాజరై ఆనం రామనారాయణరెరడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా రాబోయే సార్వత్రికఎన్నికలకు పార్టీ గెలుపుకు కృషి చేస్తామన్నారు.

## నేడు బడట్ మెమోరియల్ చర్చి వార్షికోత్సవ వేడుకలు

**ఉదయగిరి జులై 10 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని బడట్ మెమోరియల్ సెయింట్‌నరీ బాప్టిస్టు చర్చివార్షికోత్సవంను ఈనెల 11 వ తేది ఘనంగా నిర్వహించడానికి సంఘకాపరిపెద్దలు నిర్ణయించారు. 1886లో ఆనాటి ఆంగ్లేయులు విద్యా, వైద్యం, ఉపాధిసదుపాయాలను దృష్టిలో పెట్టుకొని అమెరికన్ బాప్టిస్టు మిషన్ ఏర్పాటు చేసిఉదయగిరిలో కులమతాలకు అతీతంగా విద్యను అందించారు. అదే విధంగా చర్చిని నేర్మించిఅంటరాని తనాన్ని పారద్రోలడానికి కృషి చేశారని తెలిపారు. 11 వ తేది జరిగే వారికోత్సవానికి కులమతాలకు అతీతంగా అందరు హాజరు కావాలని సంఘపెద్దలు ఈ సందర్బంగా కోరారు.

## మైనారిటి గురుకులంలో ప్రవేశానికి ఈనెల15 చివరి గడువు



**నెల్లూరుటౌన్, జులై10, ప్రభాతవార్తః**మైనారిటి గురుకుల పాఠశాలలో 5వతరగతినుండి 8వతరగతి వరకు తరగతులలో చేరేందుకు ఈనెల 15వ తేదీవరకు గడువును పెంచినట్లు నెల్లూరు ఆటోనగర్ మైనారిటి బాలుర గురుకుల పాటశాల ప్రిన్సిపాల్ మరియు జిల్లా కన్వీనర్ టి కామేశ్వరి తెలిపారు. సోమవారం సాయంత్రం ఆమెతన కార్యాలయంలో మాట్లాడుతు నెల్లూరు నగరంలోని ఆటోనగర్‌లోవున్న ఆంధ్రప్రదేశ్ మైనారిటి బాలుర గురుకుల పాఠశాలలో మిగిలివున్న సీట్లు భర్తి కొరకు ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన, తదితర మైనారిటి విద్యార్ధులకు , నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, బాపట్ల, పల్నాడు, తిరుపతి జిల్లాల నుండి ఎలాంటి ప్రవేశపరీక్షలేకుండ నేరుగ ధరఖాస్తులు చేసుకోవచ్చని ఆమె స్పష్టంచేశారు. ఈగురుకుల పాఠశాలలో అన్ని వసతులతో హాస్టల్ సౌకర్యం ఏర్పాటుచేసి వుందని ఆమె తెలిపారు. ఆసక్తిగల ఆభ్యర్దులు ప్రవేశాలకొకరకు 9493380898, 9701889873అనే చరవాణీలకు సంప్రదించాలని ఆమె కోరారు.

## చిత్తలూరులో ఆనం జన్మదిన వేడుకలు



**చేజర్ల, జులై10 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి మాజీమంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి జన్మదినవేడుకలు సోమవారం రాత్రి చిత్తలూరులో ఘనంగా జరిగాయి. తెలుగుదేశంపార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. చిత్తలూరు మాజీ సర్పంచ్ మోదేపల్లి పెంచలనాయుడు ఆధ్వర్యంలో ఈజన్మదిన వేడుకలను నిర్వహించారు. ఆనంకు 73వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 73కేజీల కేక్‌నుకట్‌చేశారు. బాణాసంచా పేల్చి కేక్‌ను కట్‌చేసి సంబరాలను జరుపుకున్నారు. తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు రావి లక్ష్మీనరసారెడ్డి, బిసి సెల్ నాయకుడు చీర్ల వెంకటేశ్వర్లు, ఆదూరుపల్లి మాజీ సర్పంచ్ చీర్ల వెంకటయ్య, రావికృష్ణ, మోదేపల్లి నవకృష్ణచౌదరి, పలు గ్రామాల టిడిపి నాయకులు, ఆనం అనుచరులు , అభిమానులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

## 11న ఇసుకపాలెం, మాచర్లవారిపాలెం సచివాలయాల్లో సురక్ష సర్వే క్యాంపు

తోటపల్లి గూడూరు, జూలై 10,ప్రభాతవార్త మండలంలోని ఇసుకపాలెం, మాచర్లవారిపాలెం గ్రామాల్లో జగనన్న సురక్ష సర్వేలో భాగంగా మంగళవారం క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ హేమలత తెలిపారు. అదే విధంగా వెంకన్నపాలెం గ్రామంలో సర్వే ప్రారంభం అవుతున్నట్లు ఆమె తెలిపారు.

## నేడు 4 వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమం

**బుచ్చి జులై 10 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని 4 వార్డులో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. 4 వార్డు పరిధిలోని ప్రజలందరు ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉదయం 9 గంటల నుండి కార్యక్రమం అవుతుందని ,కౌన్సిలర్లు కూడా పాల్గోంటారని ఆయన చెప్పారు.

## చీపినాపిలో గిరిజనుల పూరిల్లు దగ్ధం



**కలువాయి జులై 10 ప్రభాతవార్త** మండలంలోని చీపినాపి గ్రామంలోని గిరిజనకాలనీలో సోమవారం విద్యుత్ షార్టుసరూ క్యుట్‌తో మూడు పూరిల్లు దగ్ధమైయ్యాయి. బ్రతుకుతెరువుకోసం గిరిజనవాసులు ఇతర ప్రాంతాలకు వెళ్లి ఉండగా విద్యుత్ షార్టు సర్క్యూట్‌తో రాగి మురళీ, ఇండ్ల ప్రసాద్, రాగిబాస్కర్, వ్యక్తులకు చెందిన మూడు పూరిళ్ళు. ఒక రేకుల షెడ్ దగ్ధమైయ్యాయి. ఇండ్లలోనే వారికి చెందిన రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులు ఇతర పత్రాలతోపాటు ఇంటిలో ఉన్న వస్తువులన్ని పూర్తిగా అగ్నికి ఆహుతైయ్యాయి. ఏదిక్కులేని వారు ప్రస్తుతం చెట్ల కింద తలదాచుకుంటున్నారు. జిల్లాకలెక్టర్ స్పందించి గిరిజన కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనవుంది. సంఘటన స్థలాన్ని విఆర్ఓ లక్ష్మి వివరాలు స్వీకరించి తహసిల్దారుకు తెలియజేశారు. చీపినాపి సంకల వెంకటేశ్వర్లు బాధితులను పరామర్శించాడు. అలాగే మాజీ సర్పంచ్ పటాపంచల కృష్ణయ్య వారిని ఆదుకుంటామని హామి ఇచ్చారు.

## పవన్‌కల్యాణ్ రాజకీయాలకు అనర్హుడు



**తోటపల్లిగూడూరు, జూలై 10, ప్రభాతవార్త** పొలైట్నెస్ లోపించిన పవన్ కళ్యాణ్ రాజకీయాలకు అనర్హుడని జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు తలమంచి సురేంద్రబాబు విమర్శించారు. ప్రజా సేవలో నిత్యం పనిచేస్తున్న వాలంటీర్ల మనసులను గాయపరిచినందుకు క్షమాపణ చెప్పాలని జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు వైసీపీ అధికార ప్రతినిధి తలమంచి సురేంద్రబాబు డిమాండ్ చేశారు. తన వ్యవర్ధ ప్రసంగాల ద్వారా అవగాహన రాహిత్యంతో కేంద్ర నిఘా సంస్థల నివేదిక పేరుతో వేలాది వాలంటీర్ల మనోభావాలను గాయపరిచిన జనసేన నేత పవన్ కళ్యాణ్ క్షమాపణ చెపాలని వైసీపీ అధికార ప్రతినిధి తలమంచి సురేంద్రబాబు హెచ్చరించారు. ఏలూరు సభలో ప్రభుత్వంపై అబద్ధాల చిట్టా వెల్లడించడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమన్నారు. 2014 లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన సమయంలో అప్పులు రూ.1,53 లక్షల కోట్లు కాగా ఆయన దిగిపోయే నాటికి అప్పులు రూ.4.12 లక్షల కోట్లుగా పేర్కొన్నారు. 2023 మార్చి 31 నాటికి అన్ని రకాల అప్పులు రూ.6.51 లక్షలు కోట్లన్నారు. ఐదు సంవత్సరాల పదవీ కాలంలో చంద్రబాబు చేసిన అప్పులు రూ.2.59 లక్షల కోట్లు కరోనా వలన రూ.50వేల కోట్ల నష్టం వాటిల్లినప్పటికి 2023 మార్చి 31 నాటికి జగన్ ప్రభుత్వం ద్వారా అన్ని రకాల అప్పులు రూ.2.39 లక్షల కోట్లు మాత్రమే అన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా అవాకులు చవాకులు మాట్లాడటం సినిమా నటనకు తప్ప రాజకీయాలకు పనికిరారన్నారు. సినిమోజులో చూడడానికి ప్రేక్షకులు వస్తున్నారు తప్ప పరిపక్వత లేని రాజకీయ దక్షతకు కాదని దుయ్యబట్టారు. ప్యాకేజీ స్టార్‌గా ముద్రపడ్డ పవన్ కల్యాణ్ పొలిటికల్‌కు అనర్హుడని తలమంచి చురకలతో పవన్ తలకు నూనె భాగా పట్టించారు.

## న్యాయం చేయండి సారూ.. వృద్దుడు ఆవేదన




ఇందుకూరు పేట, జూలై 10, ప్రభాతవార్త తమకు సంబం ధించిన స్థలాన్ని ఆనుకుని ఉన్న ఉమ్మడిదొరువును తన సోదరుడు కబ్జా చేసి ఇదేంటని ప్రశ్నిస్తే తమనే బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని సదరు బాధితుడు ముత్యాల వెంకట శేషయ్య వాపోయాడు. సోమవారం తన గోడును ఇందుకూరుపేట తహశీల్దార్ సుబ్బయ్యకు విన్నవించుకున్నాడు. అనంతరం శేషయ్య మీడియాతో మాట్లాడుతూ తన తమ్ముడు అయినటువంటి ముత్యాల చంద్రశేఖర్ తనకు సంబంధించిన స్థలంలో అక్రమంగా కట్టడాలు నిర్మిస్తున్నాడని, ఉమ్మడి దొరువును ఆక్రమిస్తూ ఇదేంటని ప్రశ్నిస్తే తనని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని తెలిపారు. ఈ విషయమై పలుమార్లు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, పోలీసు వారు దీన్ని పట్టించుకోలేదని అన్నారు. స్థానిక రెవెన్యూ అధికారి తన తమ్ముడితో కుమ్మక్కై తనకు సంబంధించిన స్థలాన్ని రీ సర్వేలో అతని పేరు నమోదు చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని, కావున ఉన్నతాధికారులు చొరువ తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరారు.

## స్పందన వినతులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలి



నెల్లూరు కార్పొరేషన్, జూలై 10,ప్రభాతవార్త ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ సూచించారు. కార్యాలయంలోని ఏపీజే అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమీషనర్ పాల్గొని డయల్ యువర్ కమీషనర్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్‌ను నేరుగా మాట్లాడారు. వివిధ సమస్యలపై వచ్చిన 14 ఫిర్యాదులను కమీషనర్ సంబంధిత విభాగం అధికారులకు తెలియజేసి సూచించిన గడువులోగా నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుంచి నేరుగా 32 అర్జీలను స్వీకరించారు. అందుకున్న సమస్యలకు నిర్దిష్ట గడువులోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను కమీషనర్ ఆదేశించారు. జగనన్నకు చెబుదాం 1902, స్పందన ఏపీ సేవా పోర్టల్‌లను నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రతి రోజు పరిశీలించుకోవాలని, ఫిర్యాదులు పెండింగ్‌లో లేకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. మంచినీటి కుళాయి టాక్స్‌కు సంబంధించిన సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు ఇంజనీరింగ్ విభాగం ద్వారా సమగ్ర రిపోర్టును మున్సిపల్ ఉన్నతాధికారులకు పంపించామని కమీషనర్ తెలిపారు. జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులందరికి సంక్షేమాన్ని అందించేందుకు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల కార్యదర్శులను సమన్వయం చేసూఉకుని సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమీషనర్ సూచించారు. స్పందన సమస్యల పరిష్కారం తీరును పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలు అర్జీదారునితో నేరుగా విచారణ చేస్తున్నాయని నగర పాలక సంస్థ సంబంధిత విభాగం అధికారి, సచివాలయ కార్యదర్శి ఫిర్యాదుదారుని కలిసి శాశ్వత పరిష్కారం అందించాలని సూచించారు. స్పందన సమస్యలు పునరావృతం కాకుండా అధికారులంతా కృషి చేయాలని కమీషనర్ సూచించారు.

## ఓటర్ల జాబితా అక్రమాలపై చర్యతీసుకోండి



**కందుకూరు, జూలై10,ప్రభాతవార్త:** కందుకూరు నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలను పునఃపరిశీలన జరిపించి చనిపోయిన, డబుల్ ఎంట్రీ ఓటర్లను తొలగించాలని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. పోలింగ్ బూతుల వారీగా, అందుకు సంబంధించిన వివరాలను సబ్‌కలెక్టర్ శోభికకు స్పందన కార్యక్రమంలో సోమవారం అందజేశారు. 2023 జనవరిలో ప్రచురించిన ఓటర్ల జాబితాలో వేల సంఖ్యలో చనిపోయిన ఓట్లు ఉన్నాయన్నారు. వాటిని తొలగించి 3నెలల క్రితం స్పందన కార్యక్రమంలో అర్జీ ఇచ్చామన్నారు. అయినప్పటికి ఇంతవరకు వాటిని తొలగించలేదరి సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే వందల సంఖ్యలో డబుల్ ఎంట్రీ ఓట్లు కూడా ఉన్నాయని, వాటిపై విచారణ జరపి తొలగించాలని నాగేశ్వరరావు కోరారు. వెంటనే విచారణ జరిపి ఓటర్ల జాబితాల నుంచి ఓట్లు తొలగిస్తామని

## మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



**నెల్లూరు క్రైమ్, జులై 10, ప్రభాతవార్త** ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ట్రాఫిక్ డీఎస్పీ సుభాన్ భాష నేతృత్వంలో ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటరావు తన సిబ్బంది సాగర్‌తో కలిసి స్థానిక కూరగాయల మార్కెట్ సెంటర్ వద్ద సోమవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మైనర్లు వాహనం నడుపుతుండగా వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మైనర్లు వాహనం నడపడం చట్టరీత్యా నేరమని తెలిపారు. గతంలో అనేక సార్లు ట్రాఫిక్ పోలీసులకు చిక్కి చలానాలు కట్టకుండా ఇప్పటికి తిరుగుతున్న వాహనదారులకు ఈ తనిఖీల్లో భాగంగా వాహనాలకు విధించినటువంటి చలానా చెల్లించే విధంగా కౌన్సిలింగ్ చేశారు. పలువురు వాహనదారుల నుంచి చలానా రుసుం కట్టించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చినచో ఆ తప్పు ఆ తల్లిదండ్రులదని స్పష్టం చేశారు. అలాగే పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని నడపటం ప్రమాదకరమని ఆటోడ్రైవర్లను హెచ్చరించారు.







## కావలి మండలంలో జనసందోహం మధ్య లోకేష్ యువగళం పాదయాత్ర



**కావలి రూరల్, జులై 10 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనాయకుడు నారా లోకేష్‌బాబు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామం నుండి ప్రారంభమై మన్నంగిదిన్నె, ఆముదాలదిన్నె గ్రామాల మీదుగా కావలి పట్టణానికి చేరుకుంది. ఈ పాదయాత్రలో ప్రజలు, యువత, మహిళలు పలు కూడళ్లలో అధిక సంఖ్యలో పాల్గొని అభిమాన నాయకుడి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ పాదయాత్ర దారిపొడవునా జన సంద్రంగా మారింది. వివిధ కూడళ్లలో మహిళలు నారా లోకేష్‌కు హారతులు పట్టడంలో పోటీలు పడ్డారు. యువగళం పాదయాత్రలో అత్యధికంగా మహిళలు పాల్గొని నారా లోకేష్‌కు ఆశీస్సులు అందించారు. డప్పు వాయిద్యాలు, మేళతాళాలు, భారీగా బాణాసంచా, పూలవర్షం మధ్య సాగిన లోకేష్ పాదయాత్ర అందరిని ఆకట్టుకుంది. నారా లోకేష్‌కు వివిధ సెంటర్లలో క్రేన్ సహాయంతో గజమాలలు వేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ పాదయాత్ర మొదలుకొని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు దగ్గరుండి నారా లోకేష్‌బాబుకు అక్కడి పరిస్థితులు వివరిస్తూ తుమ్మలపెంట రోడ్డు గురించి వివరించారు. ఈ రోడ్డు మరమ్మతులు చేయించాలని తెలుగుదేశం పార్టీ చేసిన నిరసనలు, ధర్నాల గురించి కూడా లోకేష్‌కు తెలియజేశారు. ఈ పాదయాత్రలో యువతీ యువకులు అత్యధికంగా పాల్గొని నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. కావ్య ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు చెంచలబాబుయాదవ్, కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు ఆవులరామకృష్ణ, ఉప్పాల వెంకటరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని పాదయాత్రను విజయవంతం చేశారు.

## గ్రామస్థాయి నుండి పరిపాలించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి



**కొడవలూరు జులై 10 ప్రభాతవార్త:** వాలంటీర్ల వ్యవస్థను, సచివాలయ వ్యవస్థను తీసుకోచ్చి, గ్రామ స్థాయి నుంచి పరిపాలన ఏవిధంగా ఉండాలో చేసి చూపించిన ఏకైక ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డి అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు మండలం, కొత్తవంగల్లు గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామాలను సోమవారం కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయన గడప గడపకు వెళ్లి లబ్ధిదారులకు అందించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సంబంధించిన కరపత్రాలను అందించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 73 సచివాలయలం పరిధిలోని 83,819 గడపలకు వెళ్లామన్నారు. వాలంటీర్ల వ్యవస్థను, సచివాలయ వ్యవస్థను తీసుకోచ్చి, గ్రామ స్థాయి నుంచి పరిపాలన ఏవిధంగా ఉండాలో చేసి చూపించిన ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. దేశంలో ఈ రెండు వ్యవస్థలను ఏ ముఖ్యమంత్రి ఏర్పాటు చేయలేదు అన్నారు. ఈ రెండు వ్యవస్థలు గురించి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదివారం వాలంటీర్లు గురించి వ్యంగ్యంగా మాట్లాడటం జరిగిందని ఇది సబబు కాదని తెలిపారు. ఏపిరాష్ట్రంలో కనపడకుండా పోయిన 29వేల మంది మహిళలు కనిపించకుండా పోయిన నివేదికను కేంద్ర ప్రభుత్వం ఈ పిచ్చోడికి తెలుపుతుందా అని వ్యంగ్యంగా అన్నారు. కేవలం రూ5వేల రూపాయల జీతంతో పని చేస్తూ ముఖ్యమంత్రి ఇచ్చిన బాధ్యతను నిర్వహిస్తున్న, వాలంటీర్ల పై నిందులు వేయటం పవన్ నీచ్చ రాజకీయం అని వెల్లడించారు. ఏది ఏమైన ప్రజలు గమనిస్తున్నారు అని, జగన్మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేస్తారు అని అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ వీరి చలపతిరావు, మండల కన్వీనర్ గంధంవెంకటశేషయ్య, సచివాలయం కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ గాలి జ్యోతి, కోత్తవంగల్లు వైసీపీ నాయకులు చెక్క మనోహర్, వెమూరు వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్, ఎపిడీవో సుబ్రహ్మణ్యం, ఎఇలు, వ్యవసాయ అధికారి లక్ష్మీ, విద్యాధికారి వసంతకుమారి, ఎపిఎం రుక్ష్మిణి, నాయకులు కరిముల్లా, సనీల్‌రెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## జెరూసలెం యాత్రను ప్రారంభించిన ఎంపీ ఆదాల




**నెల్లూరు కార్పొరేషన్, జులై 10,ప్రభాతవార్త** క్రిస్టియన్లతో పది రోజుల పాటు 34 మంది కొనసాగే జెరూసలెం యాత్రను నెల్లూరు నుంచి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, అలాగే క్రిస్టియన్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమ వారం సాయంత్రం నెల్లూరు రూరల్ పరిధిలోని తల్పగిరి కాలనీ నందు నూతనంగా నిర్మించిన పరిశుద్ధ థా మస్ లూథరన్ చర్చిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జెరూ సలెం యాత్రను ఆదాల ప్రభాకర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఎంపీ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భారతదేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని వర్గాల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఆధ్యాత్మిక యాత్రలకు కూడా ఆయా వర్గాలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నట్లు చెప్పారు. జెరూసలెం యాత్రకు రూ.1.45 లక్షలు ఖర్చు అవు తుందని, మూడు లక్షల లోపు ఆదాయం ఉన్నవారికి రూ.60వేలు,మూడు లక్షలకు పైగా ఆదాయం ఉన్న వారికి రూ.30వేలు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం తరుపున అందిస్తున్నట్లు చెప్పారు. యాత్రకు వెళ్లిన భక్తులందరూ తమయాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని, రాష్ట్రంసుభిక్షంగా ఉండాలని, ముఖ్యమంత్రికి ఆశీస్సులు అందించేలా ప్రత్యేక ప్రార్థనలు చేయాలని ఎంపీ ఆకాంక్షించారు. అనంతరం యా త్రీకులకు వీసా, ఫాస్‌ఫోర్టు, టికెట్లను ఎంపీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ డాక్టర్ అమర్లపూడి శేఖర్, పాస్టర్ రెవ కే.స్టాన్లీ, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నిర్మలాదేవి, ఈడీ కే.నారాయణ, సంఘ చైర్మన్ జ్ఞానరత్నం, యాత్రికులు పాల్గొన్నారు.

## డ్రైన్లను కూడా వదలని వైకాపా భకాసారులు



**కావలి, జులై 10 ప్రభాతవార్త** రాష్ట్రంలో వైసిపి దొంగలకు కబ్జాకు కాదేది అనర్హమంటూ యధేచ్ఛగా ఆక్రమణలకు పాల్పడుతున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో విమర్శించారు. సోమవారం తుమ్మలపెంట నుంచి కావలి పట్టణంలోకి వచ్చే ఆముదాలదిన్నె బిట్ 2 వద్ద ఆగి ఆయన ఆక్రమణకు సంబంధించిన సెల్ఫీ ఫోటో తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కొండలు, గుట్టలు, స్మశానాలు, డ్రైన్లను సైతం వదలకుండా మింగేస్తున్నారన్నారు. కావలి సమీపంలోని ఆముదాలదిన్నె బిట్ 2 పరిధిలో రోడ్డు వెంట కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అనుచరుడు కాటా శ్రీనివాసులరెడ్డి కొండెపి డ్రైన్‌ను పూడ్చేసి లేఅవుట్ వేశాడని చూపించారు. రోడ్డును ఆనుకొని 15 ఎకరాల డ్రైన్‌ను ఆక్రమించడమే గాక ఐదు తూములను కూడా పూడ్చేశారన్నారు. ఫలితంగా రైతుల పొలాలు ముంపునకు గురవుతున్నాయన్నారు. ఎవరేమైనా పర్వాలేదు తాడేపల్లి ప్యాలెస్ ఖజానా నిండాలన్న జగన్‌రెడ్డి సిద్ధాంతాన్నే ఆయన సామంత రాజులు ఫాలో అవుతున్నారని దుయ్యబట్టారు. తమకు లైవ్‌లో నరకం చూపిస్తున్న జె-గ్యాంగ్‌కు చుక్కలు చూపించేందుకు జనం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారన్నారు.

## ఎంపీ ఆదాలను సత్కరించిన డెయిరీ ఎండీ కృష్ణమోహన్



**నెల్లూరు,జులై10 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డిని విజయా డెయిరీ నూతన ఎండీ పిసి కృష్ణమోహన్ సోమవారం ఆయన సిబ్బందితో మర్యాధపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎండీ, ఎంపీ ఆదాలను శాలువా కప్పి పుష్పగుచ్చాలతో సత్కరించారు. అనంతరం ఎంపీ ఆదాల మాట్లాడుతు జిల్లాలో డెయిరీ అబివృద్ధికి తన వంతు కృషిచేస్తాని హామీ ఇచ్చారు. అధికారులు కూడా పాల విక్రయాలు, పాల సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. జిల్లాలో ప్రయివేట్ డెయిరీలకు ధీటుగా విజయడెయిరీ ఎదగాలని ఆయన ఆక్షాంక్షించారు. ఈ కార్యక్రమంలో డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పాలకమండలి సభ్యులు, డెయిరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేపర్ క్రాఫ్ట్ పోటీలకు ఆహ్వానం

**నెల్లూరు కార్పొరేషన్, జులై 10,ప్రభాతవార్త** ఆగష్టు1న అంతర్జాతీయ కాగిత దినోత్సవాన్ని పురష్క రించుకుని భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, పేపర్ మర్చంట్‌స వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీశ్రీ ఏజెన్సీస్, నెల్లూరు ఆధ్వర్యంలో పేపర్‌క్రాఫ్ట్ పోటీలకు ఆహ్వానం పలుకుతున్నామని ప్రసార మంత్రిత్వ శాఖ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా కాగితంలో వివిధ బొమ్మలు, వస్తువులను విద్యార్థులు తయారు చేయవచ్చని,దీంతో పాటు చెత్తతో కళా ఖండాలను కూడా రూపొందించవచ్చని పేర్కొన్నారు. నెల్లూరులోని అన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చొరువ తీసుకొని విద్యార్థుల చేత పేపరుతో వివిధ రకాల క్రాఫ్ట్ తయారు చేయించి ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలను ఎంపిక చేసి వారి వివరాలు మాకు పంపాల్సిందిగా ప్రకటనలో కోరారు. పాఠశాల స్థాయిలో ఎంపికైన వారితో జులై చివరి వారంలో ఎగ్జిబిషన్‌ను నిర్వహించి వారి నుంచి 20 మంది విజేతలను ఎంపిక చేసి ఆగష్టు1న పలువురు ప్రముఖులు చేతుల మీదుగా అవార్డుల ప్రధానోత్సవం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి, వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆహ్వానంలో కోరారు. వివరాలు పంపటానికి చివరి తేదీ జులై 20,2023, పంపాల్సిన ఫోన్ నెంబరు 9440389999 అని తెలిపారు. ఏ విధమైన ఎంట్రీ ఫీజు లేదని, ఈ పోటీలు పూర్తిగా ఉచితమని, విద్యార్థులకు కావాల్సిన వస్తువులను వారే సమకూర్చుకోవాలని పిలుపునిచ్చారు. బహుమతులు విషయంలో తుది నిర్ణయం నిర్వాహకులదేనని పేర్కొన్నారు.

## అమ్మవారికి 300కేజీల గోరింటాకులతో ప్రత్యేక అలంకారం




**నెల్లూరు,జులై10 ప్రభాతవార్త-విద్య** నెల్లూరుజిల్లా అర్బన్ ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో నేడు(మంగళవారం) స్టోన్‌హౌస్‌పేట కన్యకాపరమేశ్వరి అమ్మవారికి 300 కేజీల గోరింటాకులతో ప్రత్యేక అలంకారం చేయనున్నామని శ్రీవాసవి కన్యాకాపరమేశ్వరి ఆలయ గౌరవాధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్ పేర్కొన్నారు. స్థానిక ఆలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముక్కాల మాట్లాడుతు నేడు అమ్మవారికి ప్రత్యేక అలంకారంతోపాటూ ప్రత్యేకపూజలు నిర్వహించనున్నామని అలాగే ఈనెల 14న శుక్రవారం కొందరు ఉభయకర్తల సహకారంతో అమ్మవారిని శాకాంబరి అలంకారం గావించనున్నామన్నారు. విశేష అలంకారాలైన ఆయాతేదీల్లో భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అలాగే ఎందరో దాతల సహకారంతో ఎంతో సుందరంగా ఈ ఆలయ నిర్మాణం చేపట్టామని,దేవాలయ నిర్మాణానికి అయిన జామా ఖర్చులు, లెక్కులు ఎవరైనా తులుసుకోవాలంటే ఆగస్టు 6వ తేదీ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నామని అక్కడ పాల్గొని ఖర్చుల వివరాలు తెలుసుకోచ్చున్నారు. అనంతరం అమ్మవారి ప్రత్యేక అలంకరణలకు సంభందించిన పాంప్లీట్స్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సుంకు మనోహర్, కార్యనిర్వహణ అధికారి అయితా రామచంద్రరావు, కోశాధికారి పబ్బిశెట్టి శ్రీనివాసులు, శ్రీరామ్ సురేష్, సరాబు సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, పేర్ల సీతారామారావు, జ్యోతి ప్రసాద్, పాదర్తి బాలాజీ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన చిన్నారి కుటుంబసభ్యులకు సోమిరెడ్డి పరమార్శ



**వెంకటాచలం,జులై10ప్రభాతవార్త** గ్రావెల్ గుంటలో పడి మృతి చెందిన చిన్నారి హిమాయితుల్లా కుటుంబ సభ్యులను సోమవారం మాజీ మంత్రిటిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరమార్శించారు. గోలగమూడిలోని మృతుని నివాసాని వెల్లిన సోమిరెడ్డి ముందుగా హిమాయితుల్లా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి తల్లితండ్రులనుపరమార్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అభం శుభం తెలియని చిన్నారి గ్రావెల్ గుంటలో పడి మృతి చెందడం భాధాకరమని తెలిపారు. మృతుని కుటుంభానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా వుంటుందని తెలిపారు. సోమిరెడ్డివెంట నాయకులు గుమ్మడి రాజా యాదవ్, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.సర్వేపల్లిలో చట్టాలకు విలువుందా చెరువుపేరుతో వున్న భూములలో ఇళ్ల స్థలాలు ఇస్తే వాటికి హక్కు వుంటుందా ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలంటేభూములు కోని పట్టాలు ఇవ్వాలని మాజీ మంత్రి టిడిపి ఫోలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు.అసలు సర్వేపల్లి నియోజకవర్గంలో చట్టాలకు విలువ వుందా అని ఆయన అధికారులను ప్రశ్నించారు.ఇక్కడ సుప్రీంకోర్టు ఆర్డర్‌కే విలువ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమార్కులు తవ్విన గ్రావెల్ గుంతలో పడిచిన్నారి మృతి చెందిన గుంతలను ఆయన పార్టీ నాయకులతో కలసి పరిశీలించారు. అధికార పార్టీ నాయకులు చెరువులో నుండి గ్రావెల్ తరలిస్తుంటే అధికారులు ఎమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. సోమిరెడ్డి వెంట పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు వున్నారు.

## జగన్‌రెడ్డికి మత్స్యకారుల ఓట్లపై తప్ప సంక్షేమంపై శ్రద్ధ లేదు





**కావలి, జులై 10 ప్రభాతవార్త** జగన్మోహన్‌రెడ్డికి మత్స్యకారుల ఓట్లపై తప్ప సంక్షేమంపై శ్రద్ధ లేదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. కావలి సమీపంలోని తుమ్మలపెంట వద్ద పట్టపుపాలెం గ్రామస్తులు సోమవారం నారా లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. సముద్ర తీరానికి తమ గ్రామం సమీపంలో వుందని మత్స్యకారులు తెలిపారు. ఇక్కడ నివసించే మత్స్యకారులందరికి ఇళ్ళ పట్టాలు లేవని తెలిపారు. అటవీ భూమిని మార్పిడి చేసి బిసిలకు గృహ నిర్మాణం చేయాలన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక తమ సమస్యలన్ని పరిష్కరించాలని మత్స్యకారులు నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. స్పందించిన నారా లోకేష్ జగన్‌రెడ్డికి మత్స్యకారుల అభ్యున్నతి పట్టదన్నారు. సముద్ర తీర ప్రాంతాలలో మత్స్యకారుల సంక్షేమాన్ని చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. రానున్న ఎన్నికలలో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తుమ్మలపెంట పట్టపుపాలెం గ్రామస్తులకు ఇళ్ల స్థలాలతో ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. మత్స్యకారుల సంక్షేమానికి గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలన్ని పునరుద్దరిస్దామన్నారు.

**నారా లోకేష్‌ని కలిసిన కొనదిన్నె గ్రామస్తులు...**కావలికి వచ్చే మార్గమధ్యంలో కొనదిన్నె గ్రామస్తులు నారా లోకేష్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ గ్రామంలో 200 మంది కుటుంబాలు నివసిస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. తాగునీటి పైపులైన్లు నిత్యం రిపేర్లు వస్తున్నాయని కొత్త లైన్లు వేయాలన్నారు. గ్రామంలో డ్రైనేజి లేకపోవడంతో మురికినీరు రోడ్లపైకి వచ్చి దోమల బెడద ఎక్కువుగా వుందని వాపోయారు. గౌడ కులస్తులకు స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ, గేటును నిర్మించాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల అప్పు చేసి కట్టామని బిల్లులు ఇవ్వడం లేదని వాపోయారు. స్పందించిన నారా లోకేష్ జగన్‌రెడ్డి పాలనలో గ్రామాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. గ్రామ పంచాయతీలకు చెందిన 9 వేల కోట్ల రూపాయలు సర్పంచ్‌లకు తెలియకుండా జగన్ ప్రభుత్వం దొంగిలించిందన్నారు. ప్రస్తుతం పంచాయతీలలో బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడానికి కుడా నిధులు లేని పరిస్థితి వుందన్నారు. స్మశానాలు సైతం వైసిపి పిశాచులు వదలకుండా కబ్జా చేస్తున్నాయన్నారు. పేదల ఇళ్లకు కేంద్రం ఇచ్చిన డబ్బును కూడా జగన్ పక్కదారిపట్టించారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే గ్రామ సీమలకు గత వైభవం తెస్తామన్నారు. పేదల ఇళ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులు అన్ని చెల్లిస్తామన్నారు.